

## బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి

- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి

2


# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 25, జూన్ 2023 | 8 పేజీలు


## ఆదివాసి గిరిజనులకు.. సీఎం

# తీపి కబురు



పోడు భూములకు పట్టాలివ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం

ఈ నెల 30న ఆసిఫాబాద్ నుండి శ్రీకారం

ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ఆదివాసీల కల నెరవేరనుంది. ఎన్నో ఏళ్ల నుండి పోడు పట్టాలకై నిరీక్షిస్తున్న గిరి పుత్రులకు సీఎం కేసిఆర్ తీపి కబురు అందించారు. ఈ నెల 30న కొమురం భీం ఆసిపాబాద్ జిల్లా నుండి దీనికి శ్రీకారం చుట్టనున్నారు. ఎన్నో ఏళ్లుగా గిరి పుత్రులు సాగు చేసుకుంటున్న పోడు భూముల కోసం ఎన్నెన్నో పోరాటాలు చేశారు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైలుకు వెళ్లారు, ఇప్పటికైనా పోరాటాలకు ఫలితం లభించినందుకు సంతోషమే కానీ ఎలాంటి అంక్షలు, షరతులతో రాష్ట్ర ప్రభుత్వం పట్టాలను జారీ చేస్తుందోనని ఆదివాసులలో ఆందోళన మొదలైంది.

## -స్వల్ప గాయాలతో బయటపడ్డ రాథోడ్ బాపురావ్



బోథ్, ప్రభాతవార్త:

బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ప్రయాణిస్తున్న కారు నేరడిగొండ మండలంలోని కోర్టికల్ గ్రామం దాబా కార్నర్ హైవేపై ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళ్తే ఇచ్చోడ మండలానికి సెంట్రల్ లైటింగ్ మంజూరు అయిన సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వస్తుండగా ప్రయాణిస్తున్న కారుకు ఆకస్మాత్తుగా ఆవు అడ్డం

## ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారుకు...

# ప్రమాదం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

వర్షాకాలం అనగానే గుండి గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. జిల్లా కేంద్రంకు కూతవేటు దూరంలో ఉన్న ఆ గ్రామానికి వర్షాకాలంలో వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. గుండి వాగుపై వంతెన నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో రాకపోకలు చేయడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రం నుంచి గుండి గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న ఏకైక వంతెన నిర్మాణంలో తీవ్ర జాప్యం జరగడంతో

-అసంపూర్తి వంతెనతో వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు...

-ప్రజలు నాటు పడవలు, పుట్టీలను ఆశ్రయించి ప్రమాదాలు గురవుతున్నారు..

## ఈ ఏడాదైనా..

# పూర్తయ్యేనా!





## జిల్లాలో సికిల్ సెల్ నిర్మూలనకు..

# ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త

జిల్లాలో సికిల్ సెల్ నిర్మూలనకు సంబంధిత అధికారుల సమన్వయంత ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్యాధికారులతో సికిల్ సెల్ నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



## ఈ ఏడాదైనా పూర్తయ్యేనా!....

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏళ్ల గడుస్తున్న వంతెన నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో వర్షాకాలంలో గుండి గ్రామానికి చెందిన ప్రజలు జిల్లా కేంద్రం చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడుఅరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రజలు నాటుపడవల్లో ప్రయాణిస్తు న్నారు. ఈ వంతెన త్వరగా పూర్తిచేసి ఈ బాధ నుండి త్వరగా విముక్తి కలిగించాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు రాకపోకలు చేయడానికి అధికారులు తాత్కాలికంగా మట్టివేసి రోడ్డు ఏర్పాటు చేశారు. ఇలా అధికారులు ఏర్పాటు చేసిన తాత్కాలికంగా మట్టి వేసి రోడ్డు ఏర్పాటు చేశారు. ఇలా అదికారులు ఏర్పాటు చేసిన తాతాల్కిక రోడ్డు చిన్న పాటి వర్షాలు కురిసిన కొట్టుకొని పోవడం సర్వసాధారణం అయిపోయింది. దీంతో గుండి గ్రామ ప్రజలు నాటు పడవలను ఆశ్రయిస్తు న్నారు. 2006 సంవత్సరంలో సుమారు రెండు న్నర కోట్లతో నిర్మాణం చేపట్టిన గుత్తేదారులు పనులను సకాలంలో పూర్తి చేయకపోవడంతో మధ్యలోనే నిలిచిపోయాయి. 2014 సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వంతెన నిర్మాణం పనులను వేగవంతం చేయడానికి సుమారు 8.50 కోట్లను మంజూరు చేశారు. సదరు గుత్తేదారు కొన్ని నెలలపాటు కొన్ని పనులు పూర్తి చేశారు. భారీ వర్షాలకు నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో వంతెన ఎత్తు పెంచాలని నిర్ణయించారు. దీంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. తిరిగి ఈ ఏడాది నూతన డిజైన్‌తో గుత్తేదారు పనులు ప్రారం భించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మం జూరు చేయ డంతో జిల్లా కలెక్టర్, జెడ్పి చైర్మన్, ఎమ్మెల్యేతో పాటు ఇతర ప్రజాప్రతి నిధులు ప్రత్యేక శ్రద్ధ చూపించడంతో పనులు వేగవంతం అవు తున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ వరకు వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసేలా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు గుత్తేదారుకు సూచిం చారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే 8 గ్రామాల ప్రజ లు రాకపోకలు సాగించడానికి సులువు అవుతుంది.

## ఆదివాసి గిరిజనులకు సీఎం తీపి కబురు

(మొదటి పేజీ తరువాయి..)

పట్టాలను ఏ పద్ధతిలో జారీ చేస్తారో చేసే ముందు మా అనుమానాలను నివృత్తి చేస్తే బాగుంటుందని పలువురు ఆదివాసి నేతలు కోరుకుంటున్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి కాబట్టి ఆదివాసీలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునేందుకు ఈ నిర్ణయం తీపుకున్నాడేమోనని, పూర్తిస్థాయిలో అర్హులైన ఆదివాసీలందరికి పట్టాలను పంచుతారా లేక మభ్య పెట్టి ఓట్ల రాజకీయానికి తెర తీసున్నాడా, అని పలువురు నేతలు, గిరి పుత్రులు వారి అభిప్రాయాలను, అనుమానాలను వెలుబుచ్చుతున్నారు.

## జిల్లాలో సికిల్ సెల్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశ్రమ, గురుకుల, గిరిజన, ప్రాథమిక పాఠశాలలో బాలికలకు సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలికల పేర్లు, ఆధార్ నెంబర్లు, వివరాలను సేకరించి ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే సికిల్ సెల్ నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కృషిచేయాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 20 శాతం మహిళలతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతీ పాఠశాలకు ఒక రోజు ముందు సమాచారం అందించాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున పాఠశాల ఆవరణ, పరిసరాలలో




మురుగునీరు నిలువ లేకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తంబాకు నియంత్రణ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెటట్, విద్యాశాఖ,సంక్షేమ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్‌కు చెందిన డిఎస్ రమేష్ ఇటీవల స్వర్గస్థులయ్యారు. శనివారం రోజు వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అధైర్యపడవద్దని మంత్రి అన్నారు. కుటుంబ సభ్యులను తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారివెంట కౌన్సిలర్ గండ్రత్ రమణ, అడప పోశెట్టి, డిఎస్.రాజన్న, డిఎస్ శ్రీకాంత్, డిఎస్.గోపి, కందుల రాజశేఖర్, మెంగ రమేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:

తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలలో అడుగుపెట్టినటువంటి ఈ శుభ సందర్భంలో మా ముఖ్యమంత్రి కేసిఆర్ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా వైభవంగా నిర్వహించి ఈ పది సంవత్సరాలు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఆ దేవుని అనుగ్రహంలో ప్రజలందరు ప్రశాంతంగా వారి కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరానన్నారు.



## జగన్నథరథయాత్రకు మంత్రికి ఆహ్వానం

ప్రభాతవార్త- హన్మకొండ:

ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులో నిర్వహించనున్న జగన్నాథ రథయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తూ ఆ సంస్థ ప్రతినిధులు, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో కలిశారు. రథయాత్రకు సంబందించిన విషయాలను, ప్రాధాన్యాతను మంత్రికి వివరించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.



## ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)



రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకి ఎడమ చేతికి స్వల్ప గాయాలయ్యాయి. రక్తస్రావం కాగా బోథ్ మండలంలోని డాక్టర్ రవీందర్ ప్రసాద్ హాస్పిటల్‌లో ప్రథమ చికిత్స చేయించుకొని తిరిగి ఆదిలాబాద్ తన నివాసానికి చేరుకున్నారు. తమ నాయకుడికి ఏం జరిగిందని హాస్పిటల్‌కి ఎమ్మెల్యేను చూడడానికి తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు తీవ్ర గాయాలు కాకపోతే సరికి కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు.

## దైవ స్వరూపంగా పూజించబడిన కవి శిల్పం..!

### చరిత్ర పరిశోధకుడు రెడ్డిరత్నాకర్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

దైవ స్వరూపంగా కవి శిల్పం పూజించబడిందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు. వెయ్యి ఏళ్ల కిందటే కవులు సైతం విగ్రహ రూపంలో సామాన్య ప్రజలచే పూజలు అందకున్నారంటే నమ్మశక్యం కాదు... చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తన పరిశోధనలో ఒక కవిని దైవ స్వరూపంగా భావించి పూజించినట్లు తెలిపే శిల్పాన్ని శనివారం వెలుగులోకి తీసుకవచ్చారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో లక్ష్మీతండా వెళ్లే తోవకు కుడివైపున శిరస్సు ఖండించగా మొండెంతో ఉన్న శిల్పం ఉంది. ఆసీనుడై ఉన్న ఈ శిల్పం శైవమతానికి చెందిన కవిదిగా గుర్తించారు. కుడి చేతిలో ఘంటం, ఎడమచేతిలో తాళపత్రం ఉందని తెలిపారు. మెడలో విలువైన రాళ్లు పొదిగిన హారం, లింగం కాయ ధరించిన మరోహారం, జంధ్యం ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో 1160-1240ల మధ్యకాలంలో జీవించిన పాలకుర్కి సోమనాథుడు శైవమతాన్ని ప్రచారం చేశాడు. అతడి మరణానంతరం విగ్రహ రూపంలో పూజించబడుతున్నట్లుగా పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి భావిస్తున్నారు. అదే విధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలకేంద్రమైన ఘనపూర్‌లోని గణేపశ్వరాలయం గర్భగుడి ద్వారానికి కుడివైపున అర్థవృత్తాకార మెట్టుకు కనిపిస్తుంది. సా.శ.1199-1260 మధ్యకాలంలో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిశీలించిన గణపతి దేవుడు సా.శ.1213లో ఈ కోటగుళ్లను నిర్మించాడు. కోటగుళ్లలోని కవి శిల్పానికి సైతం లింగం కాయ ధరించడం కనిపిస్తుందని తెలిపారు. ఈ శిల్పాలను బట్టి 12, 13శతాబ్దాలలో కవులకు ఎనలేని ప్రాధాన్యం లభించినట్లు తెలుస్తుందన్నారు. పురావస్తు శాఖ ఇబ్రహీంపూర్‌లోని కవి శిల్పాన్ని భద్రపరచాలని కోరారు.



# ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని పార్టీ నుంచి భర్తరఫ్ చేయాలి




నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ముదిరాజ్‌లను కించపర్చేలా మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే పార్టీ నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు బొజ్జ నారాయణ, శివయ్య ముదిరాజ్, యువత జిల్లా అధ్యక్షులు పాతర్ల హరీష్, ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. శనివారం రోజు పాత జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రోడ్డుపై పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ ఫ్లెక్సీని వారు దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిని ముదిరాజ్ జాతిని కించపర్చేలా దుర్భాషలాడుతూ ఇష్టం వచ్చినట్లు తిట్టిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని వెంటనే శిక్షించాలని పేర్కొన్నారు. హుజురాబాద్‌లో ఈటెల రాజేంధర్‌ను రాజకీయంగా ఎదుర్కొనలేక ముదిరాజ్ సోదరుడు, జీఎస్ఆర్ టివి చానెల్ ప్రతినిధి అజయ్‌ను కిడ్నాప్‌చేసి, రూమ్‌లోకి తీసుకువెళ్లి పాశవికంగా దాడిచేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. గతంలో రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బంగపడ్డాడని తెలియజేశారు. అలా గే తన పేరు శిలా ఫలకంలో లేదని అమర వీరుల స్థూపాన్ని కూల్చి వేయించిన కౌశిక్ రెడ్డిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కొత్త స్థూపాన్ని ఆవిష్కరించే క్రమంలో వీడియో కవరేజ్ చేస్తున్న జీఎస్ఆర్ టివి కెమెరామెన్ అజయ్ పట్ల కౌశిక్‌రెడ్డి తీవ్రపదజాలంతో దుర్భాషలాడుతూ, ముదిరాజ్ జాతిని కించపర్చేలా మాట్లాడడం ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టంచేశారు. దీనిపై ముఖ్యమంత్రి సీరియస్‌గా తీసుకుని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ మహా సభకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో జరుగబోయే ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుం దని తెలియ జేశారు. కౌశిక్‌రెడ్డితో పాటు ఆయనకు అండదండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ గ్రహించాలని, లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్ జాతి ఏకమై రాష్ట్ర ప్రభుత్వానికి పాడికట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ సారంగాపూర్ మండల బోండ్ల రమేష్, జిల్లా యూత్ గౌరవ అధ్యక్షులు బర్మ చిన్నయ్య, నాయకులు దోడ నర్సయ్య, బోండ్ల అనిల్, నిర్మల్ పట్టణ నాయకులు మందుల భీమేష్, మందుల సతీష్, పిట్ల అనిల్, పోలీసు భీమేష్, గొట్టం భీమేష్, సోన్ నాయకులు బర్మ శ్రీకాంత్, బర్మ రాములు, గుర్రం రాము, గుర్రం భీమన్న ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచిత సాంకేతిక కోర్సులు అందించడం అభినందనీయం

**- ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ హైదర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిరుపేదలకు ఉచిత సాంకేతిక కోర్సులు అందించడానికి మీర్జా ఫైసల్‌బేగ్ ముందుకు రావడం అభినందనీయమని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ హైదర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం రోజు మీర్జా ఫైసల్‌బేగ్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ఉచిత కోర్సుల అనంతరం ఉద్యోగ నియామకాలు, సర్టిఫికెట్‌లను అందించడం జరుగుతుందన్నారు. దీంతో పేదరికం, నిరుద్యోగాన్ని పారద్రోలడానికి ఇదొక మంచి నిర్ణయమన్నారు. మీర్జా ఫైసల్‌బేగ్ ప్రోగ్రామ్ సాంకేతిక నైపుణ్యాలతో ఉచిత కోర్సులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంటుందన్నారు. విద్య లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఉచిత కోర్సులతో నిరుద్యోగాన్ని రూపుమాపవచ్చని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 26న పాఠశాలల బంద్ విజయవంతం చేయాలి

ఖానాపూర్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో సర్కారు స్కూళ్లను నిర్లక్ష్యం చేసి ప్రైవేటు, కార్పోరేట్ శక్తుల ఆగడాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ తీరును ఏబివిపి తెలంగాణ రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండిస్తుందని ఏబివిపి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి బలోపేతం చేయాల్సిన రాష్ట్ర సర్కారు విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు కావస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, సరైన మధ్యాహ్న భోజనం అందించకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల నియంత్రణ లేకపోవడం వల్ల బుక్స్, యూనిఫామ్స్ పేరుతో బహిరంగంగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని రాష్ట్రంలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏబివిపి డిమాండ్ చేస్తూ, ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ జూన్ 26వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చిందని అన్నారు. విద్యారంగ సమూల ప్రక్షాళనకై ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఏబీవీపీ చేపడుతున్న ఉద్యమానికి అందరూ మద్దతు తెలిపి బంద్‌ను విజయవంతం చేయాలని ఏబీవీపీ నాయకులు కోరారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అధికారులు

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ధర్మాజిపేట్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహారీగోడ నిర్మాణ పనులను శనివారం మధ్యాహ్నం స్థానిక సర్పంచ్ ఒర్పు వెంకటేష్‌తో కలిసి ఎంపివో ఉపేంధర్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాటాడుతూ పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మన ఊరు మనబడి పథకంలో అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ది చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మామిడి పల్లి రాజేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

## మంత్రి కేటిఆర్ ఔదార్యం...

తంగళపల్లి, ప్రభాతవార్త : మంత్రి కేటిఆర్ మరోసారి తన ఔదార్యం చాటుకున్నారు. తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన సాదుల భాస్కర్‌కు రూ.1.25 లోల విలువైన ఎల్‌వోసిని మంత్రి కేటిఆర్ మంజూరు చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భాస్కర్‌కు శస్త్ర చికిత్స కోసం ఎల్‌వోసి మంజూరు కాగా మండల పరిషత్ భాస్కర్‌కు ఎంపిపి మానస చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. భాస్కర్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌వోసిని మంజూరు చేసిన మంత్రి కేటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిర్మల్ వార్త



## పొనికి వనంలో బోర్‌వెల్‌ను ప్రారంభించిన ఎంపిపి, డిఆర్‌డివో

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలంలోని గోపాల్‌పేట్ గ్రామ శివారులో 2000 పొనికి మొక్కలను నాటారు. శనివారం రోజున పొనికి వనంను సారంగాపూర్ మండల ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, డిఆర్‌డీవో విజయలక్ష్మిలు సందర్శించి మాట్లాడారు. పొనికి మొక్కలకు నీరు తప్పనిసరిగా పోయాలని, వాటిని రక్షించాలని అన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సల్ల లింగవ్వ సాయన్న, ఏపిడి ప్రసాద్, ఏపివో లక్ష్మారెడ్డి, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ రాణి, టిఏ లక్ష్మికాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు మైనార్టీలు బుద్ధి చెప్పాలి

**- కాంగ్రెస్ నేత శ్రీహరిరావు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



సీఎం కేసీఆర్ మైనార్టీలకు బూటకపు మాటలు, అబద్ధపు హామీలతో మైనార్టీలను దగా చేసి మైనార్టీలను మోసం చేస్తున్నాడని, సీఎం కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పాలని కాంగ్రెస్ నాయకులు, ఉద్యమనేత శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మదీనా కాలనీకి చెందిన మైనార్టీలు బీఆర్ఎస్ నేత మహమ్మద్ బిన్ చౌస్ ఆ పార్టీకి శనివారం రాజీనామా చేసి కాలనీకి చెందిన మహిళలతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. శ్రీహరిరావు వారికి కాంగ్రెష్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముస్లింలను తీవ్రంగా మోసం చేశారని, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి తొమ్మిదేళ్లు అయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. ముస్లింలందరూ సత్తాచాటి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు.

## అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం ప్యారమూర్ గ్రామంలో అప్పులబాధ భరించలేక చందెల నడ్పి సాయన్న(52) అనే రైతు ఉరివే సుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సారంగాపూర్ ఎస్సై కృష్ణసా గర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్యారమూర్ గ్రామానికి చెందిన చందెల నడ్పి సాయన్న అనే రైతు వ్యవసాయం చేస్తు జీవనం సాగిస్తున్నాడు. వ్యవసాయానికి చేసిన అప్పులు పెరిగి పోవడంతో మనస్తత్వం చెంది ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్‌రెడ్డి తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో "అనాధల అరిగోశ దీక్ష"

**-అనాథ పిల్లల సమస్యలకై ఎమ్మార్పీఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధం**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త





ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనాధ పిల్లల కోసం దీక్షను చేపట్టారు. సిఎం కేసిఆర్ తక్షణమే అనాథలకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనాథలకు అనేక హామీలు ఇచ్చి ఎనిమిది సంవత్సరాలు అవుతున్నా ఒక్క హామీ కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదని తక్షనమే అనాథలకు ఇచ్చిన అన్ని హామీలు నేరవేర్చాలనే డిమాండ్‌తో మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుతో ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలతో " అనాథల అరిగోస దీక్షలో" అనాథ బాలుర, బాలికలు, సంరక్షకులు లేని అత్యంత నిస్సహాయులైన అనాథలను సైతం మోసం చేసింది కేసిఆర్ ప్రభుత్వం అని అన్నారు.

**-అనాథలకు వివిధ హామీలు ఇస్తూ...**

అనాథలకు ఇక ప్రభుత్వమే అమ్మానాన్న అని, వారికి గురుకుల పాఠశాలలు ఏర్పరుస్తామని, అనాథ పిల్లలందరికి స్మార్ట్ కార్డులు ఇస్తామని, వారికి ఐదు శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, వారికి ఆర్థిక భద్రతను కల్పిస్తామని, రోడ్లపైన కూడళ్ల పైన బిక్షాటన చేసే వారిని ప్రభుత్వమే గుర్తించి హోమ్స్ లో షెల్టర్ కల్పిస్తామన్నారు. అనాథల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడి యాక్ట్ నమోదు చేస్తామని అనేక హామీలు ఇచ్చి వీటిపైన మంత్రి వర్గ ఉపసంఘం సిఫారసు చేసి కూడా ఇప్పటివరకు ఒక్క హామీని నెరవేర్చలేదు. తక్షణమే వారికి ఇచ్చిన హామీలన్ని నెరవేర్చలని డిమాండ్ చేశారు. వారిని అనాథలని పిలవకుండా"సోషల్లి ఛాలెంజ్ డు" పిల్లలుగా గుర్తించాలని వారికి సమాజంలో అందరిలాగే గౌరవం గుర్తింపును పొందేలా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉపా చట్టాన్ని ఉపసంహరించాలి

**-పోడు సాగుదలకు పట్టాలివ్వాలి**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం**

**-నిర్ణయాలు వెల్లడించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం ముఖ్దుం భవన్ హైదరాబాద్‌లో జరిగిన సమావేశం నిర్ణయాలు బెల్లంపల్లి సిపిఐ కార్యాలయంలో కలవేణ శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెల్లడించారు. తదుపరి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మేధావులపైన ఉపా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఈ నెల 27న హైదరాబాద్ ముఖ్దుం భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరుగనుంది. ఉపా చట్టం కింద కేసు నమోదు చేసిన వారందరిపై ఉపా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. పోడు వ్యవసాయం చేసుకునే వారందరికి పోడు పట్టాలు ఇవ్వాలి. జిల్లాలో దండేపల్లి కోయపోచగూడెం ఆదివాసి గిరిజనులను విస్మరించరాదు. జిల్లా అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల కొన్ని గ్రామాలకు సర్వే చేయక పట్టాలు ఇవ్వకుండా పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి. గృహలక్ష్మి పథకం 3లోలతో ఇంగి నిర్మాణం పూర్తి కాదు 6లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు లక్ష్మణ్ జిల్లా కార్యదర్శి, రేగుంట చంద్రశేఖర్ నియోజకవర్గ కార్యదర్శి, మిట్టపల్లి వెంకట స్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు, మేకల దాసు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నర్సయ్య, బొల్లం పూర్ణిమ, జిల్లా సమితి సభ్యులు బియ్యాల ఉపేందర్, గుండా చంద్రమాణిక్యం, బొంతల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతకు ఘనంగా సత్కారం

**-ఆంగ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు అరుదైన గౌరవం**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత డాక్టర్ టి ఎస్ ప్రవీన్ కుమార్‌కు ఘన సత్కారం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఉన్నత విద్యాశాఖలో మంచిర్యాల జిల్లా స్థాయిలో ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఈ నెల 21న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన దశాబ్ది ఉత్సవాల విద్యా దినోత్సవం కార్యక్రమంలో ఉత్తమ అధ్యాపక అవార్డు అందు కున్నారు.

**-సేవలను కొనియాడిన అధ్యాపకులు ఈ నేపథ్యంలో....**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాశాలలో ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత డాక్టర్ టిఎస్ ప్రవీన్ కుమార్‌ను ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. డిగ్రీ వ్యవస్థలో అధ్యాపకులుగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగాప్రిన్సిపాల్, అధ్యాపకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాసరలో క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం

ముధోల్, ప్రభాతవార్త :

క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. శనివారం బాసర పిహెచ్‌సి పరిధిలోని రవీంద్రపూర్ సబ్ సెంటర్, మైలాపూర్ గ్రామంలో క్షయవ్యాధి నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలకు విద్యార్థులకు క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. రెండు వారాలపాటు విడువదని దగ్గుతో పాటు బరువు కోల్పోవడం వంటి లక్షణాలతో బాధపడేవారు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్సతోపాటు నెల రూ.500 అందించడం జరుగుతుందని వెల్లడించారు. సరైన చికిత్స తీసుకఉంటే రోగం నుంచి పూర్తిగా కోలుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే క్షయ మందులు వాడి కోలుకున్న వారు (టిబి చాంపియన్)లు ప్రజలకు వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో ఫహీం ఉన్నిసా, టీబీ సూపర్‌వైజర్ లాలయ్య, స్టాఫ్ నర్సు శరణ్య, ఏఎన్ఎంలు లక్ష్మి, ఆశా కార్యకర్తలు రాణి, లత, లక్ష్మి,మహేశ్వర, తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

## గురుకులాల్లో తాత్కాలిక టీచింగ్ పోస్టుల భర్తీకై ఆహ్వానం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లాలో గల తెలంగాణ సాంఘీకా సంఏమ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేసేందుకు తాత్కాలిక బోధన సిబ్బంది ఎంపిక ఈ నెల 28న జరుగుతుందని ప్రాంతీయ సమన్వయ ధికారి కొప్పుల స్వరూపారాణి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సిఓఈ బెల్లంపల్లిలో ఉదయం 9గం॥ల నుండి ఒరిజనల్ ధృవపత్రాల పరిశీలన అనంతరం తరగతి బోధన పరిశీలన(డెమో) నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

**-ఖాళీ పోస్టుల వివరాలు బాలుర గురుకులాల్లో**

**I) జూనియర్ లెక్చరర్స్**

తెలుగు-01, ఇంగ్లీష్-01, కెమిస్ట్రి-01

02) పిజిటి: హిందీ-01, ఇంగ్లీష్-04, మాథ్స్-02, ఫిజికల్‌సైన్స్-01. బయాలజికల్‌సైన్స్-01, సోషల్-02

03) టిజిటి: మ్యాథ్స్-01, బయాలజికల్ సైన్స్:01

**-బాలికల గురుకులాల్లో**

01) జూనియర్ లెక్చరర్స్: ఇంగ్లీష్-03, మ్యాథ్స్-01, బోటని-01, జువాలజీ-02, కెమిస్ట్రి-01, ఏకనమిక్స్-01

02)పిజిటి: ఇంగ్లీష్-01, సోషల్-02

03) టిజిటి: హిందీ-01

**విద్యార్హతలు:**

జూనియర్ లెక్చరర్, పిజిటి పోస్టులకు యుజిసి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి కనీసం 50శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పి.జి. డిగ్రీతో పాటు బి.ఈడి ఉండాలి. అదేవిధంగా టిజిటి పోస్టుకు యుజిసి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి బిఎస్సి/బిఏ/బీకాం డిగ్రీ కనీసం 50శాతం మార్కులతో పాటు, బి.ఈ.డి అర్హత కలిగి ఉండాలి. వేతనం అధ్యాపకులకు రూ.23400/- పిజిటి/టిజిటిలకు రూ 18,200/- ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా తమ విద్యార్హతల జిరాక్స్ కాపీలను ధృవపత్రాల పరిశీలన కొరకు తీసుకొని రావాలని సూచించారు.

## బండి సంజయ్‌ని కలిసిన లక్ష్మీపురం నారాయణరెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీపురం నారాయణరెడ్డి బీజేపీ రథసారథి, రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌ని శనివారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కి ఆయన పుష్పగుచ్చం అందించి శాలువతో సన్మానించారు. తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు బండి సంజయ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నానని నారాయణరెడ్డి తెలిపారు. అనంతరం మహాజన సంపర్క్ అభియాన్‌కు సంబంధించి కార్యనివేదిక ఇవ్వడం జరిగింది.

# బీజేపి అధికారంలోకి రావడానికి ప్రజలందరూ ఏకం కావాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :




రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి రావడానికి ప్రజలందరూ ఏకం కావాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీజేపి పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తూ అభివీద్ధిలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. 9 ఏళ్ల పరిపాలనలో దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపి అంచలంచలుగా ఎదుగుతుందని బీఆర్ఎస్ కుటుంబ పాలన నుండి రాష్ట్రానికి విముక్తి చేసినప్పుడే ప్రజల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి బీజిఎప పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ తాలూకా కన్వీనర్ సొల్లు లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శులు చెర్ల మురళీ కొట్నాక్ విజయ్, ధోని శ్రీశైలం , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర ఆత్మారాం, కార్యవర్గ సభ్యురాలు కృష్ణకుమారి మాలిక్, జిల్లా ఉపాధ్యాక్షులు గుల్బం చక్రపాణి, బానోత్ వెంకట్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, జిల్లా సెక్రటరి బాలకృష్ణ , మనోహర్ తాలూకా కోకన్, విన్నర్ సారా రమేష్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రావణ్‌గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వందన, యువమోర్చా జిల్లా అధ్యక్షులు ఎలాగతి సుచిత్, బెల్లంపల్లి నియోజవకర్గం ప్రబారి అన్నపూర్ణ, సుదర్శన్‌గౌడ్, నవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ వైస్ చైర్మన్

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ షేక్ తాజోద్దీన్ గత వారం రోజుల క్రితం ప్రమాద వశాత్తు మృతిచెందగా శనివారం మృతుడి కుటుంబాన్ని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పరామర్శించారు. ఈ సందర్బంగా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, తాపీ మేస్త్రీల సంఘం సహకారంతో 50 వేల రూపాయలు మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్బంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ తాజోద్దీన్ ప్రమాదశాత్తు మృతిచెందడం బాధాకరమని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడొద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, కాగజ్‌నగర్ మండల కోఆప్షన్ సభ్యులు మెంబర్ మహ బూబ్‌ఖాన్, నాయకులు కలీం,మాజీ ఎంపిటిసి కూరె నాగేందర్,తాపీ మేస్త్రీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలిసా పారాయణం

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలో భగజంగ్‌దళ్ ఆధ్వర్యంలో ప్రతీ శనివారం హనుమాన్ చాలిసా పారాయణం నిర్వహించే దానిలో భాగంగా ఇందిరా మార్కెట్‌లో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం నిర్వహిం చారు. భజన కార్యక్ర మంలో హిందూ సోదరు లు, వైశ్య సంఘం సభ్యులు పాల్గొని భజన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్బంగా భజరంగ్‌దళ్ కన్వీనర్ శివాగౌడ్ మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం ప్రతీ శనివారం ఆయా వార్డుల్లో నిర్వహిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గరిపెల్లి గోపాల్, పైడి శ్రీనివాస్, పెద్ది హరీష్, రాచకొండ సురేష్, యువజన సంఘం అధ్యక్షుడు కంభంపాటి సతీష్,ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, కొంగ సత్యనారాయణ, పలువురు వ్యాపారస్థులు, హనుమాన్ భక్తులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ప్రతీ ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**- మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, ట్రాఫిక్ ఎస్సై దేవేంధర్**








ప్రతీ ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, ట్రాఫిక్ ఎస్సై దేవేంధర్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్బంగా శనివారం రోజు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్, శివాజీచౌక్, జయశంకర్ సర్కిల్, మయూరి హోటల్, ఈద్‌గాం ప్రాంతాల్లో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ట్రాఫిక్ టైమర్స్ మిషన్స్ ఏర్పాటు పనులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత జనాభాతో పాటు వాహనాలు కూడా పెరిగాయని అన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని సూచించారు. జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషి, సహకారంతో పట్టణం అన్నిరంగాల్లో అభివృద్ది చెందుతుందని మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కేటాయించిన టైమింగ్ పూర్తి అయ్యే వరకు, సిగ్నల్స్ సూచన వచ్చాకే రోడ్ క్రాస్ చేయాలని తొందరపాటుగా సిగ్నల్స్ జంప్ చేయడం సరికాదని, ప్రమాదాలను కొనితెచ్చుకునేవాళ్లం అవుతామని అన్నారు. వారివెంట పట్టణ కౌన్సిలర్లు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సిర్పూర్(టి) ,ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండలం వేంపల్లి గ్రామానికి చెందిన గుర్లె భీంరావు గత ఐదు రోజుల క్రితం ప్రమాదశాత్తు బిల్డింగ్‌పై నుండి కింద పడి మృతిచెందడంతో విషయం తెలుసుకున్న మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన గుర్లే భీంరావు కూలీ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వాడని ప్రమాద వశాత్తు మృతిచెందడం బాధాకరమని అన్నారు. తన వంతుగా కుటుంబానికి రూ. 5 వేలు అందజేసినట్లు ఆయన తెలిపారు.

# పిడుగుపాటుతో ఒకరు మృతి

సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండలంలో భూపాలపట్నం గ్రామ సమీప పత్తి చేనులో పిడుగు పడి టాకిరే బిక్కు మృతి చెందారు. టాకిరె బిక్కు భూపాలపట్నం గ్రామానికి వ్యవసాయ భూమిలో పత్తి విత్తనాలు వేసేందుకు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం రోజు నా తొలకరి వర్షం పడుతున్నప్పుడు తనతో వచ్చిన భార్య పిల్లను ఇంటికి పంపించాడు. వర్షం తగ్గిన తర్వాత పని చేసి వస్తాను అని చెప్పటంతో భార్య పిల్లను ఇంటికి పింపించాడు. వర్సం తగ్గిన తరువాత పనిచేసి వాస్తను అని చెప్పటంతో భార్య పిల్లఉ ఇంటికి వెళ్లారు. వర్షం ఎక్కువ రావడంతో ఒక చెట్టుకిందికి వెళ్లిన టాక్రె బిక్కుకి పిడుగు వేయటంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య నలుగురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. తహసీల్దార్ రియాజ్‌అలీ పంచనామా నిర్వహించి పోస్టుమార్ట్రం నిమిత్తం అసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# ఆదర్శ అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



ఆదర్శ అంగన్వాడీ కేంద్రంలో జడ్పీటిసిల పారం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్‌లు కలిసి ప్రారంభించారు. అనంతరం ఆ గ్రామంలోని ప్రభుత్వం ట్రైబల్ వెల్ఫేర్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సావిత్రి , సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, ఐసీడిఎస్ సూపర్‌వైజర్ సూజాత, ఎంపిటిసి సావిత్రి, మల్లేష్, పంచాయతీ సెక్రటరి లావణ్య, గ్రామ సర్పంచ్ గిరిజా, ఉప సర్పంచ్ బాలాజీ, బురుగూడ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, రామగౌడ్, అంగన్‌వాడీ టీచర్, గ్రామ పటేల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి అని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడారు. 9ఏండ్ల భారతీయ జనతా పార్టీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని కానీ, అదే 9 ఏండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పులకుప్పగా మారిందన్నారు. కేంద్రంలో బీజేపీ పార్టీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని అలాగే రాష్ట్రంలో బీజేపీకి అవకాశం ఇస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు పూర్తి అవకాశాలు ఉంటాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న నియోజక వర్గ ప్రజలు నాలుగు సార్లు అవకాశం ఇచ్చారు. ఒకసారి మంత్రి కూడా చేశారు. కానీ ఆయన తన కుటుంబమే సర్వసరంగా తన కుటుంబాన్ని లక్ష్యంగా పని చేశారు. కమిషన్లకు కక్కుర్తి పడి పనులు చేయించుకున్నారన్నారు.రాష్ట్రంలో సుభిక్ష పాలన కావాలంటే భారతీయ జనతా పాఈర్టకి ఒక అవకాశం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు బీమేష్ స్వామి, ధోని జ్యోతి, ముకుంద్‌రావు, శివ, గోపి, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అబద్ధపు హామీలతో మోసం చేస్తుంది

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి**

బేల, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ అబద్ధపు హామీలతో మోసం చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు కంది శ్రీనన్న నినాదంతో కంది శ్రీనివాస్‌రెడ్డి మండలంలోని బెదోడలో కార్యక్రమం నిర్వహించారు. ప్రజలను కలుసుకొని వారి సమస్యలను కంది శ్రీనివాసరెడ్డి అడిగి తెలుసుకున్నారు. గడపగడప తిరిగి కాంగ్రెస్ డిక్లరేషన్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి కర పత్రాలు పం చారు. స్టిక్క ర్లు అతికిం చారు. గ్రామంలోని బాజీరావుబాబా ఆల యాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈకార్యక్రమంలో బేల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫైజుల్లాఖాన్, మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ వామన్ వాంఖడే, మాజీ సర్పంచ్ అశోక్ టాక్రె, బాలేరావ్ సురేందర్,



ప్రభాకర్ గోడేవార్ పాల్గొన్నారు.

# వినోద్‌నాయక్ ఆధ్వర్యంలో మధుర కులస్తులు బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరిక

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఇంద్రవెల్లి మండలంలోని సకరం తండాకి చెందిన మధుర వర్గానికి చెందిన దాదాపు 40 మంది బీజేపీని వీడీ కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఏఐసీసీ రీసెర్స్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్ మాట్లాడుతూ గతంలో బీజేపీకి మద్దతుగా నిలిచిన మధుర వర్గం వాళ్లు కాంగ్రెస్‌లో చేరడం చాలా ఆనందంగా ఉంద, ఈమర్పు అనేది బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు నిదర్శమన్నారు. అందుకే బీజేపీకి మద్దతుగా నిలిచే వర్గాలు కూడా కాంగ్రెస్‌కి మద్దతు ఇస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో ఖానాపూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అనడానికి ఇది గొప్ప నిదర్శమన్నారు. కేంద్రంలో ఉన్న పార్టీ నుంచి గెలిచిన ఎంపీ ఉన్నప్పటికీ కనీసం ఈ గ్రామంలో రోడ్ సౌకర్యం, డ్రైనేజీ సౌకర్యం కల్పించలేదు. అంటే బీజేపీ పాలన ఎంత గొప్పగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. రాబోయే రోజుల్లో ఇంద్రవెల్లి మండలంలో మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగోరావ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఉత్తమ్, ముఖడే, కళ్యాణ్ రాథోడ్, భావరాజ్, సోన్‌కాంబ్లే, మడావి విజయ్, గోపాల్, నాకేసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు

**-మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా పూర్తి చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని అబ్దుల్లా చౌక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మన్‌ను విద్యుత్ ఎస్ఈ సంపత్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. స్థానికంగా నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించడానికి గానూ ట్రాన్స్‌ఫార్మన్‌ను ఏర్పాటు చేయగా సమస్య పరిష్కారం కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ మాట్లాడారు. వార్డుల్లో నెలకొన్నలో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కో ఆప్షన్ సభ్యులు ఎజాజ్,



నాయకులు, మోబిన్ పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులస్తులకు భూమిని కేటాయించాలి

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో ముదిరాజ్ కుల సంఘం సభ్యులకు 10 ఎకరాల భూమిని కేటాయించాలని స్థానిక ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల బాబు నాయకులు మోతె బాబు, మోతె రాములు, కొండయ్య, లచ్చయ్య తదితరులు వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ముదిరాజ్‌లం పండ్ల తోటలపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నామని తమకు పది ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తిరుపతి, అంజయ్య, శంకర్, పెదనద రాములు, పల్ల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# జగన్నాథ రథ యాత్రలో పాయల్ శంకర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణంలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథ యాత్రలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశోభయాత్రలో పాల్గొంటే ఒడిశాలోని పూరి జగనాథ్ రథయాత్రలో పాల్గొన్న అనుభూతి కలిగింది. ఇంతటి మహోన్నతమైన శోభయాత్ర ఆదిలాబాద్‌లో జరగడం మన అదృష్టమన్నారు.

# రాజ్యాంగ పీఠికను తప్పుగా ప్రచురించడం సరికాదు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాజ్యాంగ పీఠికను పదో తరగతి సాంఘిక పుస్తకంపై తప్పుగా ప్రచురించడం జరిగిందని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శివన్న అన్నారు. రాజ్యాంగ పీఠికలోని సోషలిస్ట్, సెక్యూరిజం పదాలుత తొలగించి, మిగతాయి రాజ్యాంగ పీఠకపై ప్రచురించడం జరిగింది. ఇది సరైన పద్ధతి కాదు ప్రజా స్వామ్య, రాజ్యాంగ బద్ధంగా ఉండాల్సి న పాఠ్యపుస్తకాల ప్రచురణలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, అవమాన పరిచినట్లుగా ఉన్నాయి. వెంటనే రాజ్యాంగా పీఠికలోని సెక్యూలర్, సోషలిస్టు పదాలను చేర్చి పదో తరగతి సాంఘిక పుస్తకం అందుబాటులో ఉంచాలని టీఎస్‌యూటీఎఫ్ తరపున డిమాండ్ చేశారు. అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సివిల్స్‌లో మద్దెల భార్గవ్‌కు 554వ ర్యాంకు

**-మద్దెల భార్గవ్‌కు ఘన సన్మానం**

ఆదిలాబాద్,ప్రభాతవార్త:



ఇటీవల విడుదలైన సివిల్స్ పరీక్షా ఫలితాల్లో జిల్లాకు చెందిన మద్దెల భార్గవ్ 554వ ర్యాంకు సాధించగా శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే జోగురామన్నను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భార్గవ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యేను సైతం ఘనంగా సత్కరించారు. యువతకు ఆదర్శంగా నిలిచేలా ఉన్నతంగా ఎదగడం పట్ల ఎమ్మెల్యే జోగురామన్న హర్షం వ్యక్తం చేశారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రత్యేక గుర్తింపు సాధించాలని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీలు మార్శెట్టి గోవర్ధన్, తుల శ్రీనివాస్, 49వవార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు లైబ్రరీ పుస్తకాల పంపిణీ

నిర్మల్, ప్రభాతవార్త :



జిల్లాకు చేరుకున్న 10,592 లైబ్రరీ పుస్తకాలను కేటాయించబడిన పాఠశాలలకు శనివారం రోజు జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎ.రవీందర్‌రెడ్డి పంపిణీ చేశారు. మొత్తం 101 పాఠశాలలకు సంబంధించిన లైబ్రరీ పుస్తకాలు 10,592 పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయని, వీటిని 72 ఉన్నత పాఠశాలలకు, 29 ప్రాథమికోన్నత పాఠశాలలకు పంపిణీ చేశామని ఆయన తెలియజేశారు. ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతులకు 120 టైటిల్లు, ప్రాథమికోన్నత పాఠశాలలకు 6 నుంచి 8 తరగతులకు 74 టైటిల్లు గల పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీటిని పాఠశాలలో లైబ్రరీ పీరియడ్‌లో చదివించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో నర్సయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమ గోవదశాలలు, కళ్యాణి బిర్యాని సెంటర్‌లను తొలగించాలి

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడలో అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గోవధ శాలలు మరియు కళ్యాణి బిర్యాని సెంటర్‌లను వెంటనే వాటిని తొలగించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేములవాడలో గోవధ శాలలు కళ్యాణి బిర్యాని సెంటర్లను నిర్వహించడం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వెంటనే వాటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడప కిషోర్‌రావు, నాగుల రాములుగౌడ్, శ్రీనివాస్, గోపాల్, బుర్ర తేజగౌడ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలిగా కళ్యాణి

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా మండలి అధ్యక్షురాలుగా బీంరాజు కళ్యాణి నియామకమయ్యారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు కళ్యా ణికి నియామకపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన ఏఐసిసి సెక్రటరీ, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, జడ్పీటీసీ నాగం కుమార్, పీసీసీ మహిళా కార్యదర్శి పాత సత్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎనినకల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

## ఈ నెల 28న రాజన్న హుండీ లెక్కింపు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఈ నెల 28వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ తెలిపారు. భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో భద్రతా నడుమ చేపట్టనుండగా, ఆలయ అధికారులు, సిబ్బంది, సేవా సమితి సభ్యులు లెక్కింపులో పాల్గొంటారు.

## కడెం మండలంలో పర్యటించిన శర్మన్ నాయక్

కడెం, ప్రభాతవార్త :





కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో పర్యటించిన రిటైర్డ్ కలెక్టర్ శర్మన్ నాయక్ ఈసందర్భంగా గ్రామంలోని యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్‌లను శర్మన్ నాయక్ అందజేయడం జరిగింది. అనంతరం గ్రామ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యారంగంలో, క్రీడారంగంలో అన్నిట్లో ముందుండి యువత నడవాలని సూచించారు. ఈ సందర్భంగా గిరిజనులతో మాట్లాడుతూ వారి జీవన స్థితిగతులపై ఆరా తీశారు. గిరిజన గ్రామల్లో కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. విద్యా వైద్యం, ఉపాధి కొరకు సహకారం అందిస్తామన్నారు. అనంతరం బుట్టాపూర్ గ్రామంలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ఖానాపూర్ ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు కోరారు.

## రుద్రంగి విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు...

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి కేంద్రంలోని స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లోని 2018 సంవత్సరంలో ఎస్ఎస్‌సి పూర్తిచేసుకున్న రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సంగిపు గంగాధర్ కుమార్తె సంగిపు పవిత్ర ఇటీవల విడుదలైన నీట్ పరీక్షలో ఆల్ ఇండియా ఉత్తమ ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా కరస్పాండ్ బాబు నంబయార్ ప్రిన్సిపాల్ లతిక ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాబు నంబియార్ మాట్లాడుతూ పాఠశాలలో చదివిన విద్యార్థినీ విద్యార్థులు ఎంతో స్పూర్తితో అనేక రంగాలలో రాణించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పవిత్రను ఆదర్శంగా తీసుకోవాలని మునుముందు విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గల్ఫ్ వలసల గ్రామం రుద్రంగిలో ఆత్మీయ సమావేశం

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామంలో అత్యధిక గల్ఫ్ వలసలు ఉన్న గల్ఫ్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిళ్ల రవి హాజరై మాట్లాడుతూ ఒకనాటి నక్సలైట్ ప్రభాఇత గాయాల గ్రామం, వలస వలపోతలను చవిచూసిన రుద్రంగిలోని గల్ఫ్ కుటుంబాలను గల్ఫ్ జేఏసీ బృందం కలుసుకొని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. గల్ఫ్ సిరులు ఉన్నప్పటికీ గల్ఫ్ నుంచి వాపస్ వచ్చిన వారికి చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు కావల్సిన సాంకేతిక సహకారం, బ్యాంకుల లింకేజీ అవసరం ఉన్నదని, పునరావాస ప్రణాళిక కావాలని పలువురు గల్ఫ్ రిటనీలు కోరారు.

## లోకేశ్వరంలో పోలీసుల కార్డెన్ సెర్చ్



లోకేశ్వరం, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో లోకేశ్వరం మండలంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సరైన పత్రాలు లేని 77 మోటారు వాహనలు, 3 ఆటోలు, 4 కార్లు సీజ్ చేయడం జరిగింది. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామస్థులతో మాట్లాడుతూ రోడ్డు భద్రత సైబర్ సెక్యూరిటీ, నకిలీ విత్తనాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రతీ ఒక్క పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముధోల్ సీఐ వినోద్, లోకేశ్వరం ఎస్సై సాయికుమార్, బాసర, ముధోల్ తానూర్ ఎస్సైలు, సర్కిల్, భైంసా రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడీ రెండవ కేంద్రంలో చిన్నారులకు శనివారం అక్షరాభ్యాసం నిర్వహించారు. గ్రామ సర్పంచి న్యాత విజయ జార్జ్ చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకునే విధంగా తల్లిదండ్రులు కృషిచేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్రీస్కూల్ ద్వారా ఆటపాటలతో సృజనాత్మక విద్యను అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను చిన్నారులు, గర్భవతులు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అంగన్వాడీ మొదటి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, ఆరోగ్య సిబ్బంది వసంత, రమణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి కేటిఆర్ ఔదార్యం...

తంగళపల్లి, ప్రభాతవార్త :



మంత్రి కేటిఆర్ మరోసారి తన ఔదార్యం చాటుకున్నారు. తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన సాదుల భాస్కర్‌కు రూ.1.25 లోల విలువైన ఎల్‌వోసిని మంత్రి కేటిఆర్ మంజూరు చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భాస్కర్‌కు శస్త్ర చికిత్స కోసం ఎల్‌వోసి మంజూరు కాగా మండల పరిషత్ భాస్కర్‌కు ఎంపిపి మానస చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. భాస్కర్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌వోసిని మంజూరు చేసిన మంత్రి కేటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హరితహారం పనుల ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

వాంకిడి ,ప్రభాతవార్త :



వాంకిడి మండలంలో హరితహారం పనులను

శనివారం జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని గ్రామ పంచాయతీలోని సరండి రోడ్డుకు ఇరువైపులా నాటుతున్న మొక్కల్ని పరిశీలించారు. అనంతరం సరండి గ్రామ పంచాయ తీలో రోడ్డుకు గతంలో నాటిన మొక్కల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరండి గ్రామంలోని కలువగట్టు పైన కూడా మొక్కలు నాటాలని సరండి సర్పంచన దుర్గం కమలాకరన, కార్యదర్శులకు సూచించారు. అనంతరం ఇందాని, తేజాపూర్ గ్రామ పంచాయతీలలో చేపడుతున్న హరితహారం పనులను త్వరిత గతిలో పూర్తి చేయాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా పెద్ద మొక్కలు నాటాలని, నాటిన మొక్కల్నీ బ్రతికించాలని, ఈ 10 రోజుల్లో హరితహారం పనులను పూర్తి చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీఓ శ్రావణ్‌కుమార్, ఏపీఎం మహేష్, టీఏ సంతోష్,శ్రావత్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

**-డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాం**

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

జాతీయ క్షయ నిర్మూలనలో భాగంగా కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జాతీయ క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి డీఎంహెచ్ఓ సీతారాం మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాలు ఉన్న వారు వెంటనే దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయినట్లయితే ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ వ్యాధి వచ్చిన వారు భయపడవలసిన అవసరం లేదని వ్యాధి గ్రస్తులకు కావలసిన మందులు అందుబాటులో ఉన్నాయని 6 నెలల మందులు వాడితే వ్యాధి పూర్తిగా తగ్గిపోతుందని తెలిపారు, 15 రోజులకు మించి దగ్గు, ఆయాసం, చెమటలు పట్టడం, జ్వరం, ఆకలి మందగించడం ,చాతిలో నొప్పి రావడం, బరువు తగ్గడం వట్టి లక్షణాలు ఉన్న ప్రతీ ఒక్కరూ స్థానిక ఆరోగ్య కార్యకర్తకు లేదా ఆశా కార్యకర్తలకు తెలియజేస్తే ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ నందు పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం కొరకు ప్రభుత్వం ప్రతీ నెల 500 రూపాయలు వారి అకౌంట్లో వేస్తారని అన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారు పరీక్షలు చేయించుకొని క్షయవ్యాధి రహిత సమాజాన్ని నిర్మించాలని



తెలిపారు. అనంతరం క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విద్యావతి, హెచ్ఈఓ కోటేశ్వర్, టీబీ సూపర్‌వైజర్ పాషా, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం సహాయనిధి

**-జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరుకు కృష్ణారావు అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని అంకుసాపూర్ గ్రామానికి చెందిన బాబురావు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో మంజూరైన 60 వేల



చెక్కును ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందన్నారు. సీఎం కేసిఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం వారికి భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సోగల వసంత్, నాయకులు కలీం, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా గత రెండు సంవత్సరాలుగా నడుస్తున్న శ్రీచైతన్య కార్పోరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్ అన్నారు. శనివారం రోజు పాఠశాల ముందు పిడిఎస్‌యు నాయకులు ఆందోళన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రుల నుంచి లక్షలాది ఫీజులు వసూలు చేస్తూ అధికారులను, తల్లితండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అనుమతి లేని, లక్షల ఫీజులు వసూలు చేస్తున్న శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామన్నారు. పాఠశాలలో ఎనిమిదవ తరగతి వరకు అనుమతి ఉంటే, పదవ తరగతి వరకు పాఠశాలను నడిపిస్తున్నారని అన్నారు. బిల్డింగ్ కూడా అనుమతి లేకుండా, రెండుచోట్ల పాఠశాలను నడుపుతున్నారని, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విద్యాశాఖ అధికారులకు పలుమార్లు ఈ విషయంపై మాట్లాడిన స్పందించలేదని, ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల దశలవారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి జవారే రాహుల్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు దిగంబర్, జగన్, ధనరాజ్, లక్ష్మణ్, నవప్రసాద్ తేజ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 30న జిల్లాకు సీఎం కేసిఆర్

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రానున్నట్లు తెలిసింది. ఈ నెల 30 నుండి గిరిజనులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించిన నేపథ్యంలో పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుండి సీఎం అలాంచనంగా ప్రారంభించనున్నారు. అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు వారి వారి జిల్లాలు, నియోజకవర్గాల్లో పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. అదే విధంగా నూతనంగా నిర్మితమైన ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయం, బీఆర్ఎస్ కార్యాలయంతో పాటు పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు తెలిసింది.

# కాగజ్‌నగర్‌లో ఇంటింటికి బీజేపి కార్యక్రమం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని వార్డు నెం.2లో 92 బూత్‌లో శనివారం ఇంటింటికి బీజేపి కార్యక్రమం కాగజ్‌నగర్ పట్టణ భాజపా ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొంగ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి పోస్టర్లను ,స్టిక్కర్లను, సంక్షేమ పథకాల పోస్టర్లు అందిస్తూ నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశంలో ప్రతీ పేదవాడికి ఇండ్లు రేషన్ బియ్యం, ఉచిత గ్యాస్, మరుగుదొడ్లు, ఎల్ఈడీ బల్బులు, కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్ లాంటి మరెన్నో ఉచిత పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, జిల్లా భాజపా కోశాధికారి అరుణ్‌లోయా, భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పిరిసింగుల తిరుపతి, ఈశ్వర్‌దాస్, సీనియర్ నాయకులు రణ్‌వీర్ విశ్వాస్, గుమ్ముల సాయికృష్ణ, కొండ తిరుపతి, రాజేందర్ జంజోడ్, నరేష్, అనిల్‌కుమార్, హిమంచు చెద్ద, అనిరుద్, అంజన్ మాలిక్, శ్రీకాంత్‌రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి అల్లోల

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం కౌట్ల గ్రామానికి చెందిన పుంద్రు శివారెడ్డి కుటుంబ సభ్యులను శనివారం రోజు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని తెలిపారు. వారివెంట ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మాధవరావు, ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ యశోద పోతారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐర నారాయణరెడ్డి, అడెల్లి పోచమ్మ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.